# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356

సోమవారం 02-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 180 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


## ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య
# భీకర యుద్ధం

-అమెరికన్ సేనల దాడుల్లో ఇరాన్ సేనలు విలవిల
- పలువురు ఉన్నత సైనికాధికారులు మృతి చెందినట్టు వార్తలు
- గల్ఫ్ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ హై అలర్ట్!
- గగనయానంపైనా ఆంక్షల విధింపు
-పశ్చిమ, మధ్య ఆసియాలలో అనేక విమాన ప్రయాణాలకు అంతరాయం



పశ్చిమాసియాలో వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలపై భారతదేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధం మరియు గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న అస్థిరతపై భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ శాంతికి, భద్రతకు పెను ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని భారత్ హెచ్చరించింది.

## మా మాట వినకుంటే
# నాశనమే



- ఇరాన్కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- ఇరాన్పై భారీ దాడులకు దిగిన ఇజ్రాయెల్
- మిత్రదేశానికి తోడుగా రంగంలోకి దిగిన అమెరికా

## కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను
# దిగజార్చుతోంది

- ముస్లింలీగ్ ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది
- విదేశీ ప్రతినిధుల ముందు భారత్ను తక్కువ చేసారు
- చొక్కాలు విప్పి, చేసిన నిరసనకు పురిగొల్పిన నేతలు
- రాజస్థాన్ పర్యటనలో ప్రధాని మోడీ
- హెచ్ఐవి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించిన ప్రధాని



విభజనకు కారణమైన ముస్లింలీగ్ మనస్తత్వాన్ని నేడు కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. శనివారం రాజస్థాన్లోని అజ్మీర్లో హెచ్పివి వ్యాక్సినేషన్ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ, ఆయన కాంగ్రెస్ను లక్ష్యంగా చేసుకున్నారు.

## భూదాన్ భూములు వివాదంపై
# మంత్రి తుమ్మల కీలక ప్రకటన

- భూదాన్ భూములు వ్యవహారంలో.. కార్యకర్తలు సంయమనం పాటించాలి
- అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్ను ఆదేశించాం
- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది.



భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది.

# ఇది మీ ప్రభుత్వం

- మీ కష్టసుఖాల్లో తోడుంటాం - మదీనా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా - 44 కుటుంబాల్లో ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందజేత 99 - కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపైనా సీఎం ఆరా !!



గతేడాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. శనివారం నాడు రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన ఒక సర్వైవర్కు రూ.3 లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు.



# గోదావరి పుష్కరాల నిర్వహణపై ఒకసారి కూర్చుని మాట్లాడుకుందాం

## పాకిస్థాన్ ఇంటికి.. న్యూజిలాండ్ సెమీస్‌కి



## జల మండలికి శారదా పీఠం భూముల కేటాయింపు రద్దు

కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూములను పీఠానికే కొనసాగించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



జలమండలికి శారదా పీఠం భూముల కేటాయింపు రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. పీఠం భూముల్లో జలమండలి చేపట్టిన నిర్మాణ పనులను శారదాపీఠం ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఉన్నతాధికారులతో చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అక్కడి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో అక్కడి నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జలమండలికి కేటాయింపులను రద్దు చేసి.. పీఠానికే ఆ భూములను కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని శారదాపీఠం ప్రతినిధులకు సూచించారు.

# అభివృద్ధిలో భాగస్వామ్యంకండి



- నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకం
- ప్రభుత్వంతో కలిసి పనిచే స్తే మెరుగైన ఫలితాలు
- బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సదస్సులో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వెన్నెముక రోడ్లు, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, గృహ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి అని, బిల్డర్స్, కాంట్రాక్టర్స్ ఈ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా - 4వ నేషనల్ మేనేజింగ్ కమిటీ (యం.సి), జనరల్ కౌన్సిల్ (జి.సి) - 2026 రెండు రోజుల సమావేశాలు శంషాబాద్ ఎయిర్ పోర్టు రోడ్డు లో గల పద్మజా పామ్ గ్రోవ్స్ కన్వెన్షన్ లో శనివారం ఆరంభమయ్యాయి.

# భూదాన్ భూములు వివాదంపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

- భూదాన్ భూములు వ్యవహారంలో.. కార్యకర్తలు సంయమనం పాటించాలి
- అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్ను ఆదేశించాం
- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది

భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల అవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ విషయంలో దుఃప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యం లో గూడు ఇచ్చే బాధ్యత నాది, పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టింది. గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది.కొందరు కబ్జాదారులు చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరఫున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నాను. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను.సోషల్ మీడియా వార్తలపై పోలీస్ పిర్యాదులు వద్దని కార్యకర్తలను కోరుతున్నాను. భూదాన్ భూముల అక్రమార్కులు పై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంది. పేదల సంఘం పేరుతో భూ దందాను ఉపేక్షించం.పేదల వెరిఫికేషన్ వేగంగా సాగుతోంది. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను పేదలకు చేసిన సేవ జిల్లా ప్రజానీకానికి తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీలకు నా నిబద్ధత తెలుసు. పేదల సంఘం పేరుతో సాగుతున్న భూదందా పై కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించారు. వాస్తవాలు కప్పి పుచ్చి ఆక్రమార్కులకు వంత పాడిన వారి గూర్చి ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు.పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది. భూదాన్ భూములు అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు, విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ధ్యేయంగా, పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా పని చేశాను. ఇకపై అంతే నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తాను. కలెక్టరేట్ పక్కనే ప్రభుత్వ స్థలంలో అమాయక పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి.. వారితో గుడిసెలు వేయించి పేదల సంఘం పేరుతో లక్షలు రూపాయలు వసూళ్లు చేసి చుట్టు పక్కల ప్రైవేట్ స్థలాల వారిపై దౌర్జన్యం చేస్తుంటే ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంది. దీనిని రాజకీయ దుమారంగా మార్చి పబ్బం గడుపుకోవాలని కొందరు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా!? వెలుగుమట్ల భూదాన్ భూములు ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు. భూదాన్ భూములకు నకిలీ పట్టాలు ఇచ్చిపేదలతో గుడిసెలు వేయించి తీరా వారి అక్రమం బయటపడితే.. పేదల వద్ద లక్షలు రూపాయలు వసూళ్లు చేసిన ముఠాపై ప్రభుత్వం ఉదారంగా ఉండాలా ?చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఇదే అలుసుగా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవ్వవా? అని ప్రజలే ఆలోచన చేయాలి. భూదాన్ భూములు వ్యవహారంలో అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్లు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను. ఖమ్మం లో పేదల కాలనీలకు పునాదులు మావే. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ ఖమ్మం నగరంలో పలు కాలనీలు రామన్నపేట దానవాయి గూడెం ధశీసలాపురం రమణగుట్ట లో వేలాది పేదలకు ఇళ్ళు ఇళ్ల స్థలాలు ఇచ్చిన మాకు.. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసిన వారు ఎంత మాత్రం భారం కాదు . పేదల సంఘం ముఠాకు రెక్కల కష్టం దారబోసి మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా చెప్పడం నా నిబద్ధతకు నిదర్శనం. పేదల సంఘం పేరుతో ఓ సంఘం చేసిన అరాచకం పై కమ్యూనిస్ట్ పార్టీలు వాస్తవాలు మాట్లాడారు. బాధ్యత లేని ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ మాత్రం పేదలను మోసం చేసిన వారిని కాపాడేలా హంగామా చేయడం రాజకీయ దిగజారుడుతనం.

# ఇది మీ ప్రభుత్వం.. మీ కష్టసుఖాల్లో తోడుంటాం

- మదీనా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా
- 144 కుటుంబాల్లో ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందజేత
- కోకాపేటలోని శారదాపీఠం భూముల
- అంశంపైనా సీఎం ఆరా !! కాకినాడ పేలుడు ఘటనపైనా సీఎం దిగ్భ్రాంతి

గతేడాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. శనివారం నాడు రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన ఒక సర్వైవర్కు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మీ కష్టాల్లో తోడుంటాం : ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణంగా దేశం వెలుపల జరిగే ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించవు. కానీ ఈ ప్రమాదం ఎంతటి విషాదకరమైనదో గుర్తించి బాధితుల కుటుంబాల పరిస్థితిని చూసి రాష్ట్ర కేబినెట్ ప్రత్యేకంగా ఈ సాయం చేయడానికి నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఆపద సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఇది మీ ప్రభుత్వం, మీ కష్టసుఖాల్లో తోడుంటుందని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ను మదీనాకు పంపినట్లు సీఎం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మజిద్ హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా తదితరులు పాల్గొన్నారు. కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం కేరో ముఖ్యంగా కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం



రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు శనివారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూములు పీఠానికే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి చేసిన కేటాయింపులు రద్దు చేశారు. సరైన సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరాలు ఇవ్వాలని పీఠం ప్రతినిధులకు సూచించారు. ఇదిలా ఉంటే.. తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి 2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని.. ఇది వారి వినతి మేరకు జరిగిన నిర్ణయమని నివేదికలు చెబుతున్నాయి.

కాకివారే పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి అనంతరం కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 21 మంది కార్మికులు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.


# హోంశాఖను ఓవైసీ బ్రదర్స్కు తాకట్టు పెట్టారు

- బీజేపీపై కక్ష సాధింపు
- సీఎం రేవంత్పై ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం

తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్రెడ్డి ని గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ రమణారెడ్డిదీ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్ కర్నూర్ లో జరిగిన దాడికి సీఎం రేవంత్రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు.ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా డ్రామాలు..ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు అధికారంలో ఉండే అర్హత కాంగ్రెస్కు లేదని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హోంశాఖను సీఎం రేవంత్రెడ్డి ఓవైసీ బ్రదర్స్కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బాన్సువాడలో ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడిందని దుయ్యబట్టారు. హిందూ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని ఎందుకు రిమాండ్కు పంపలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 13 మంది ఆర్ఎస్ఎస్ వాళ్లని అరెస్టు చేసి రిమాండ్కి పంపడం దారుణమని అన్నారు. రైతు బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అసెంబ్లీలో రైతుల కోసం కొట్లాడతామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# సంపాదకీయం

## రూపు మారుతున్న గ్రామీణ భారతం




కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇటీవల మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసి, దాని స్థానంలో వీబీ జీ రామ్ జీని తెచ్చింది. దీనిపై పెద్దఎత్తున అనుకూల, వ్యతిరేక చర్చలు సాగుతున్నాయి.భారతదేశ గ్రామీణ సంక్షోభం అనేది వివాదం లేని అంశం. ఇది-- వ్యవసాయం, ఉపాధి, అప్పులు, వలసలు, విద్య, ఆరోగ్యం, సామాజిక అసమానతలు వంటి అనేక అంశాల కలయికతో ఏర్పడిన బహుముఖ సమస్య.భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక. ఇక్కడ చిన్న, సన్నకారు రైతులు అంటే-- రెండు హెక్టార్లలోపు భూమి ఉన్నవారే అధికం. వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కానీ, పండించిన పంటలకు కనీస మద్దతు ధర మాత్రం లభించడం లేదు. దీనికి తోడు మార్కెట్లో ధరల అస్థిరత, వర్షాధార వ్యవసాయం, వాతావరణ మార్పుల ప్రభావం వంటి కారణాలు రైతుల అప్పులు పెరగడానికి, ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి. 1991 తరువాత మన దేశంలో అమలవుతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల నేపథ్యంలో, 2014 తరువాత వ్యవసాయ రంగంపై ప్రభుత్వ పెట్టుబడులు భారీగా తగ్గాయి. ప్రభుత్వ రుణపరపతి తగ్గుతూ వచ్చింది. ప్రైవేట్ వడ్డీ, మార్కెట్ ఆధారిత విధానాలు పెరిగాయి. రైతులు గ్లోబల్ ధరల ప్రభావానికి గురవుతున్నారు. వీటితో రైతుల అప్పులు, యువత వలస, సామాజిక అసమానతలు వంటివి చోటుచేసుకుంటున్నాయి.ఈ కాలంలోనే భూసంబంధాలలో అనేక మార్పులు జరిగాయి. కొద్దిమంది వద్ద భూమి కేంద్రీకృతమవడం, ఎక్కువ మందికి భూమి లేకపోవడం అతిపెద్ద మార్పు. 2018--19 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ నివేదిక ప్రకారం, గ్రామీణ ప్రాంతంలో 20శాతం ధనికుల వద్ద 76శాతానికి పైగా భూమి ఉంది. 41శాతం కుటుంబాలకు ఎటువంటి భూమీ లేదు. సెంటు భూమి కూడా లేని కుటుంబాలు దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్లో 54.4 శాతం, తెలంగాణలో 42.5శాతం ఉన్నాయి. ఇదే నివేదిక ప్రకారం సామాజిక అసమానతలు కూడా బాగా పెరుగుతున్నాయి. 57.3శాతం మంది దళితులు, 32.8శాతం ఆదివాసీలు, 53.1శాతం ముస్లింలు భూమిలేని పేదలుగా ఉన్నారు. 'ఫౌండేషన్ ఫర్ అగ్రేరియన్ స్టడీస్' అనే సంస్థ సర్వే ప్రకారం, గ్రామీణ ప్రాంతంలో కేవలం 5శాతం సంపన్నులు 60శాతం సంపదను కలిగి ఉన్నారు. సీలింగ్ భూములలో కూడా నేటికీ 18 లక్షల ఎకరాల భూమి వీరి నుంచి సేకరించలేదు. అలాగే 60 లక్షల ఎకరాల బంజరు భూమి అందుబాటులో ఉన్నా, అర్హులకు పంచలేదు. 5 లక్షల ఎకరాల భూదాన భూముల పంపకం ప్రశ్నార్థకంగా మిగిలింది. అందులో 1.4 లక్షల ఎకరాలు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్నాయి. అటవీ హక్కుల చట్టం--2006కు అనుగుణంగా జూన్ 2025 నాటికి 51.2 లక్షల అర్జీలు రాగా, 25.1 లక్షలు అంటే సగం పరిష్కారం కాలేదు. వీటికి తోడు వివిధ ప్రాజెక్టుల పేరున పెద్దఎత్తున జరుగుతున్న భూసేకరణ, ల్యాండ్ పూలింగ్ ద్వారా అనేక మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్న కొద్దిపాటి భూమినీ కోల్పోతున్నారు. క్రమంగా వ్యవసాయేతర కూలీలుగా మారిన వీరికి ఇస్తున్న వేతనాలు కూడా చాలా తక్కువ. 'లేబర్ బ్యూరో' జూన్ 2025 నివేదిక ప్రకారం, పురుషులకు రోజు కూలి రూ.418, మహిళలకు రూ.334 మాత్రమే ఉంది. అంటే, గ్రామీణ పేదరికం మరింతగా పెరుగుతోంది.

ఒకప్పుడు ప్రభుత్వ నియంత్రణలో ఉండే వ్యవసాయం ఇప్పుడు మార్కెట్ ఆధారితం అయింది. విత్తనాలు, ఎరువులు, యంత్రాలు వంటివి కార్పొరేట్ సంస్థల నియంత్రణలోకి వెళ్లాయి. రైతు ఉత్పత్తిదారుడు అయినా, లాభం ఎక్కువగా మధ్యవర్తులు, కంపెనీలకే వెళ్తోంది. చిన్న ఉత్పత్తిదారులు అప్పుల వల్ల భూమి కోల్పోతూ కూలీలవుతున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో చిన్న రైతుల శ్రామిక వర్గీకరణ ఏర్పడింది. రైతు శ్రమ ద్వారా సృష్టించిన విలువలో సింహభాగాన్ని మార్కెట్, వడ్డీ వ్యాపారస్థులు, వాణిజ్య కంపెనీలు తీసుకుంటాయి. ఇది ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్ష దోపిడీ రూపం. అందువల్ల గ్రామీణ సంక్షోభం అనేది 'నయా ఉదారవాద అభివృద్ధి విధానం' సృష్టించిన అంతర్గత వైరుధ్యం. గ్రామీణ ప్రాంతంలోని ఈ విధానాల వల్ల 1997--2022 మధ్య అధికారిక లెక్కల ప్రకారమే మూడు లక్షలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.ఉదారవాద విధానాల కాలంలో కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ పరిశోధనలు, విత్తనాల తయారీ, ఎరువుల అమ్మకం, ఫ్యూచర్ ట్రేడింగ్ వంటి వ్యవసాయ రంగాలలో ప్రవేశించడం, ప్రభుత్వం క్రమేణా వాటన్నింటి నుంచీ వైదొలగడంతో కార్పొరేట్ వ్యవసాయ ప్రోత్సాహం, కాంట్రాక్ట్ ఫార్మింగ్ వంటివి రైతును మార్కెట్ ఆధీనంలోకి మరింతగా నెట్టాయి. 2014 తరువాత ప్రభుత్వ రంగంలో ఎరువుల తయారీ తగ్గి, దిగుమతులపై ఆధారపడడంతో ఈ సంక్షోభం మరింత పెరిగింది.2014లో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం రైతుల కష్టాలను మరింత పెంచింది. 2013 భూసేకరణ చట్టాన్ని సవరించడానికి శత విధాలా ప్రయత్నించి, అది సాధ్యం కాకపోవడంతో, అనేక విధాలుగా తూట్లు పొడుస్తోంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల కనుగుణంగా కనీస మద్దతు ధరను ఇవ్వడానికి నిరాకరిస్తూ, మరో పక్క కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించేలా మూడు నల్ల చట్టాలను చేసింది. రైతుల సుదీర్ఘ పోరాటంతో వాటిని వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించినా, ఆచరణలో అవే విధానాలను కొనసాగిస్తోంది. ఈ పోరాటం బలంగా సాగిన దేశ ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో 2024 పార్లమెంటు ఎన్నికలలో మోదీ ప్రభుత్వం భారీ మూల్యమే చెల్లించుకోవలసి వచ్చింది.

శ్రామికులకు ఏ హక్కులూ లేకుండా చేసి, కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చడమే నయా ఉదారవాద ఆర్థిక విధానాల సారం. దానికనుగుణంగానే లేబర్ కోడ్లు, గ్రామీణ ఉపాధి హామీ రద్దు వంటివి. ఈ విధానాలు దేశాన్ని మరింత సంక్షోభంలోకి నెడతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి పరిష్కారంగా సమాన భూ పంపిణీ, పంటలకు మద్దతు ధర హామీ, నీటిపారుదల విస్తరణ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి, సహకార వ్యవస్థ బలోపేతం, విద్య, వైద్య రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచడం, ఉపాధి గ్యారంటీ వంటి చర్యల ద్వారా మాత్రమే నవ భారత్ నిర్మాణం సాధ్యం.

# రసులాబాద్ గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణపై సారధి కళా ప్రదర్శన

- రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ పిలుపు.



మేకార్తి దినపత్రిక మార్చి 01 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం రసూలాబాద్ గ్రామంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బీజ్జురి రవికుమార్ తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో సాంస్కృతిక సారధి కళాబృందం సైబర్ నేరాలపై రోడ్డు భద్రత నియమాలపై గంజాయి నియంత్రణ పై కళాకారులు ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని యువత సోషల్ మీడియా పట్ల అప్రమత్తం ఉండాలని ఆన్ లైన్ గేమ్ లు బెట్టింగ్ లకు అలవాటు పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని చెడు అలవాట్లకు కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని ఎన్నో జీవితాలు ఆగమవుతున్నాయని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మద్యం సేవించి వాహనం నడపరాదని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని,శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎర్రోళ్ల సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు మెంబర్స్, మరియు తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్,పిల్లిట్ల శ్యామ్ సుందర్,సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,పిన్నింటి ప్రకాష్,ఎల్ల సిద్దులు,తండ బిక్షపతి, రాచపల్లి శైలజ తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.

# మార్చి 1 నుంచి విద్యుత్ మీటర్ రీడర్ల సమ్మె



చేర్యాల విద్యుత్ మీటర్ రీడర్ల తమ డిమాండ్ల సాధన కోసం మార్చి 1నుంచి సమ్మె బాట పట్టారు స్పాట్ బిల్లింగ్ పనులను పూర్తిగా బందు చేస్తూ చేర్యాల,మద్దూరు, దుల్మిట్ట,కొమురవెల్లి మీటర్ రీడర్స్ అందరు ఈరోజు చేర్యాల సబ్ డివిజన్ ఆఫీస్ ముందట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు గత కొన్ని ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని. పని భారాన్ని పెంచి యాజమాన్యం వేధిస్తోందని వారు తెలిపారు. పీస్ రేట్ మీటర్ రీడర్స్ కార్మికులకు 11 ప్రకారం కనీసం వేతనం ఇవ్వాలి. తరహాలో 30 రోజుల పని దినాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలొ నజిరుద్దీన్, రాజు , శివ , సందీప్ , అలీం , సిద్దు , వంశీ, వెంకటేష్ , పలువులురు మీటర్ రీడర్ కార్మికులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించిన నాయకులు

మేకార్తీ దినపత్రిక కరీంనగర్ రూరల్ రిపోర్టర్ విజయ్ మోహన్ రెడ్డి

సామాజిక ఉద్యమాల రథసారథి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ మృత వీరులకు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ ఆధ్వర్యంలో ఘనంగా పుష్పాలు, కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి రిజర్వేషన్లను వర్గీకరించి ఎవరి వాటా వారికి దక్కే విధంగా 30 ఏళ్లు జరిగిన పోరాటంలో అమరులైన మాదిగ మృతవీరుల త్యాగం వల్ల ఈనాడు ఎస్సీ వర్గీకరణ ఫలాలు దక్కయని ఈ విజయాన్ని వారికి అంకితమిస్తున్నామని తెలిపారు . మాదిగ అమరవీరుల ఆశయాలను గుర్తు చేసుకుని వారి ఆశయాలను కొనసాగిస్తామని ప్రతినబూనారు. మాదిగ జాతి ప్రజలందరూ తమ పిల్లలను చదివించి ఉన్నత స్థితిలో నిలపాలని ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు వర్ధినేని రవీందర్రావు , బొరగాల మొగిలి, మహ్మద్ ఖాలీక్ హుస్సేన్, బండ వెన్నెల నవీన్ మరియు ఎంఈఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ తడికమళ్ల శేఖర్,



సీనియర్ నాయకులు కలవల మల్లయ్య, రుద్రారపు కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, మహిళా నాయకురాలు ప్రియ దర్శిని, వేల్పుల రత్నం , తునికి సమ్మయ్య, కనకం వెంకట స్వామి, మొలుగూరి ప్రభాకర్, బొడ్డు ఐలయ్య, కడారి ఆదాము, రాజేందర్, రామ్ రాజేశ్వర్ , రొంటాల సుధీర్, మాడుగుల ఓదెలు, తెలంగాణ రాములు, జీవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# పక్షవాత బాధితురాలికి వికలాంగుడు వాకర్ స్టాండ్ సహాయం.



మేకార్తి దినపత్రిక మార్చి 01సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రం మొండిచింత కాలనీకి చెందిన నిమ్మ లచ్చవ్వ ఇటీవలే మెదడులో రక్తం గడ్డ కట్టి పక్షవాత బారినబడి ఎడమ చేయి ఎడమ కాలు పడిపోయి ఇంటి వద్ద ఫిజియోథెరపీ చికిత్స తీసుకుంటుంది. నిరుపేద కుటుంబీకులు వృద్ధురాలు లచ్చవ్వకు కొడుకులు లేక ఇద్దరు కూతుర్ల మీదనే ఆధారపడి జీవిస్తుంది. లచ్చవ్వను వాకర్ స్టాండ్ తో నడిపించాలని వైద్యులు తెలుపగా విషయాన్ని వృద్ధురాలి కుమార్తె అదే కాలానికి చెందిన తుమ్మలపల్లి అనిల్ వికలాంగుడుకి ఆదివారం తెలుపగా వెంటనే అతను తన వద్దనున్న ఒక వాకర్ స్టాండ్ ను వృద్ధురాలు ఇంటికి వెళ్లి ఆమెకు ఇచ్చి తగు జాగ్రత్తలు తెలిపి ఆయనకు తోచిన సహాయాన్ని అందించాడు. అనంతరం కుటుంబ సభ్యులు వికలాంగుడికి ధన్యవాదములు తెలిపారు.

# ఆన్ లైన్ గేమ్స్ ఆడొద్దు అన్న పాపానికి ...కన్న తల్లి, తండ్రి ని చంపి... భయంతో తాను ఆత్మహత్య చేసుకున్న బాలుడు

- ఆన్‌లైన్ గేమ్స్ విషయంలో మందలించడమే కారణం
- హత్య అనంతరం ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్
- తిన్నాక భవనం పైనుంచి దూకి ఆత్మహత్య



మేకార్థి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇన్చార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి మార్చి 1

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన గాలి రవి (49), శ్రీదేవి (43) దంపతులు రియాద్‌లోని హరా ప్రాంతంలో నివసిస్తున్నారు. వీరి ఒక్కగానొక్క కుమారుడు యెజ్ర ప్రభాకర్ స్థానిక భారతీయ పాఠశాలలో ప్లస్ 2 చదువుతున్నాడు. ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసైన ప్రభాకర్‌తో తల్లిదండ్రులకు తరచూ గొడవలు జరుగుతున్నాయి. చదువును నిర్లక్ష్యం చేస్తున్నాడని వారు మందలిస్తూ వచ్చారు. రాత్రి ఇదే విషయమై మరోసారి మందలించడంతో ఆగ్రహంతో ఊగిపోయిన ప్రభాకర్, విచక్షణ కోల్పోయి తల్లిదండ్రులను కత్తితో పొడిచి చంపేశాడు. అనంతరం ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేసి తిన్నాడు. కొంతసేపటికి తాను నివసిస్తున్న భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రవి ఓ బ్యాంకులో, శ్రీదేవి ఓ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ అందరితో స్నేహంగా ఉండేవారని స్థానికులు గుర్తు చేసుకున్నారు.

కన్నకొడుకు చేతిలోనే ఇంత దారుణంగా చనిపోవడం, కుటుంబం అంతా శవాల కుప్పగా మారిపోవడం ప్రతిఒక్కరిని కంటతడిపెట్టించింది.. సెల్ ఇచ్చి పిల్లలను వదిలేయకండి... వాళ్ళను గమనించండి.., మొదటిలోనే మందలించి వీలయినంత మేర పిల్లలకుశసెల్ ను దూరం చేయండి.., నిర్లక్ష్యం చేస్తే వారు గతి తప్పి సైకోలు గా మారే అవకాశాలు అధికంగా ఉన్నాయి... తస్మాత్ జాగ్రత్త....

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

మేకార్తి దినపత్రిక, మార్చ్ 01 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861లి ప్రకారం నెల రోజుల (మార్చ్ 1వ తేది నుండి 31 వరకు)పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# భూమికొరకు అన్నపై తమ్ముడు హత్యాయత్నం.



మేకార్తి దినపత్రిక మార్చి 01సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా మద్దూరు గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న రాజస్థాన్ హోటల్ ముందు శనివారం భూమీ తగాదాలలో తమ్ముడు అన్నపై సాయంత్రం సమయాన గొడవపడి కత్తితో హత్యాయత్నం చేసిన ఘటన మద్దూరు గ్రామంలో కలకలం రేపింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు కంట రెడ్డి మధుసూదన్ రెడ్డి,గ్రామసర్పంచ్ దామెర మల్లేశం అలాగే మరికొందరు రాజస్థాన్ హోటల్ ఎదురుగా ఉండగా మధుసూదన్ రెడ్డి సొంత తమ్ముడు కంటరెడ్డి తిరుపతిరెడ్డి అక్కడికి వచ్చి మధుసూదన్ ను చంపి భూమిని తన సొంతం చేసుకోవాలని జేబులో కత్తి పెట్టుకువచ్చు మధుసూదన్ రెడ్డి గొంతు పై హత్యాయత్నం చేసి మళ్లీ తిరిగి గొంతును కోసే ప్రయత్నం చేస్తుండగా బాధితుడు అడ్డుపడగా అతని చేతికి కత్తి గుచ్చుకున్నట్లు స్థానికులు సమాచారాన్ని తెలిపారు. ఆదివారం మధుసూదన్ రెడ్డి భార్య అరుణ రాణి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి ఆదివారం తిరుపతిరెడ్డిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కొరకు కోర్టుకు తరలించారు.

# లయన్స్ క్లబ్ సౌజన్యం తో శాంతి ఫార్మసీ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 01

ఈ రోజు స్థానిక హనుమాన్ నగర్ బై పాస్ రోడ్డు వినాయక టవర్స్ ఎదురుగా శాంతి ఫార్మసీ ముందు లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ వారి సహకారంతో ఉచిత మధుమేహ నిర్ధారణ శిభిరం నిర్వహించడం జరిగింది ఇందులో దాదాపు 150 మంది కి పరీక్షలు చేయడం జరిగింది మరియు 60 సంత్సరాలు పై బడిన వృద్దులకు 40 మందికి మోకాళ్ళ నొప్పి పట్టీలు అందజేశారు,ఈ కార్యక్రమం లో లయన్ పాత కిరణ్ కుమార్ అధ్యక్షులు,లయన్ రోండ్ల ప్రభాకర్ రెడ్డి కార్యదర్శి,లయన్ చొ ళ్ళేటి శివకుమార్,లయన్ గజెల్లీ అశోక్,దాత : బండ పవన్ రెడ్డి శాంతి ఫార్మసీ,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ అక్షయ గారు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు

- సిద్దిపేట జిల్లా కమిటీ



మేకార్తి దినపత్రిక మార్చి 01సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరిగిన ఎస్సీ ల రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన మాదిగ అమరవీరులకు సిద్దిపేట జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళు అర్పించిన సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో మల్లిగారి యాదగిరి, పెర్క పరశురాం,ముక్కపల్లి రాజు, సామ్రాట్ ప్రకాష్ ,జేపీ లక్ష్మణ్ , కొలిమి మల్లేశం, బింగి పవన్ కళ్యాణ్,మాదాస్ బాబు, బయ్యారం యాదగిరి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

మేకార్తి దినపత్రిక

వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు, వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసిన మంత్రి, కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

నేటి నుంచి 3 నెలల వరకూ కొనసాగనున్న వ్యాక్సినేషన్ కార్యక్రమం తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో ఉండనున్న వ్యాక్సినేషన్..ఆ తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్న హెచ్‌పీవీ వ్యాక్సినేషన్..

**మంత్రి స్పీచ్ పాయింట్స్:**

ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం.ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం.మనందరికీ తెలుసు... మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10% పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది.కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం.ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోటిఫైబుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం. కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించుకు, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం.దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ




క్యాన్సర్ 99.7% మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది.ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం.

ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. ప్రస్తుతానికి ప్రభుత్వ లో ఈ టీకా లభిస్తుంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి. మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం.కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి-ప్రకాష్‌లకు వారి మిత్ర బృందం ఘన సన్మానం

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి,మార్చ్ 01.



ఇటీవల జరిగిన కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల లో 49 వ వార్డు కార్పొరేటర్ గా గెలిచిన ఎన్నం లక్ష్మి - ప్రకాష్ దంపతులను అదివారం ఎస్ఈఎస్ డిగ్రీ కళాశాల సహ విద్యార్థులు మరియు మిత్రులు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు శాలువాతో ఎన్నం లక్ష్మి - ప్రకాష్ దంపతులను సన్మానించారు, వారు మాట్లాడుతూ ఎన్నం లక్ష్మి - ప్రకాష్ ఎంతో కాలంగా రాజకీయాలలో రానిస్తున్నదాన్నారు.రాజకీయాలకు అతీతంగా పేదవారికి తనకు తోచిన విదంగా సాయం అందిస్తూ తన సహృదయాన్ని చాటుకున్నాదనారు, రానున్న కాలంలో మరింత ఉన్నంతంగా ఎదగాలని, ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు గుర్రం శ్రీనివాస్, అమర్, కండెం శ్రీధర్, రాజి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ముని ప్రసాద్, షహజాద్ హుస్సేన్,నదీమ్, రేగురి లక్ష్మణ్, చంద్రశేఖర్ రెడ్డి, ఉప్పు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ కో-అప్రటీవ్ రూరల్ బ్యాంకు లో ఎంబిబిస్ మరియు ఇంజినీర్ విదర్థులక్ స్కాలర్ షిప్స్






మేకార్తి దినపత్రిక మార్చ్ 1కరీంనగర్ రూరల్ రిపోర్టర్ విజయ్ మోహన్ రెడ్డి

ముల్కనూర్ కో అపారటివ్ బ్యాంకు అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి గారు బ్యాంకు పరిది లోని సభ్యుల పిల్లలకు ఎంబిబిస్ సాధించిన విద్యార్థులకు 21 వేయిలు ఇంజినీర్ విదర్థులకు 16 వేయిలు ఇచ్చినారు.14 గ్రామంలలో 90 మంది విద్యార్థులకు మొత్తం 19.7 లక్షలు ఇచ్చినారు.ఇలాంటి కార్యక్రమంలు పది సంవత్సరాలనుండి చేస్తున్నారు.ఇలా ఇక ముందు కూడా చేస్తాను అని హామీ ఇచ్చారు.విద్యార్థుల చాలా సంతోషం వ్యక్తం చేశారు

# అగ్రవర్ణ అంతకులను కఠినంగా శిక్షించాలి

**- కుమ్మర మల్లన్న జాతర లో పసికందు మృతికి కారకులకు శిక్షించాలని నిరసన ర్యాలీ**

**- కుల సంఘాలు మహిళా సంఘాలు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు**

మేకార్తి దినపత్రిక

కుమ్మర మల్లన్న జాతరలో రెండు నెలల పసికందును కాళ్లతో తొక్కి చావుకు కారకులైన అగ్రవర్ణ అంతకులను కఠినంగా శిక్షించాలని కుల సంఘాలు మహిళా సంఘాలు ప్రజాప్రతినిధులు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. శనివారం సాయంత్రం ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామంలో కుల సంఘాలు మహిళా సంఘాలు యువజన సంఘాలు ప్రజాప్రతినిధులు నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి చిన్నారి హత్యకు కారకులైన అగ్రవర్ణ రెడ్ల కులస్తులను ఎందుకు ప్రభుత్వం కఠినంగా శిక్షించడం లేదని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అరెస్టు చేయాలి.. లేదంటే అగ్రవర్ణాలకు ఎస్సీ ఎస్టీ బీసీలు గుణపాఠం చెబుతారంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు అనంతరం చిన్నారి



ఆత్మకు శాంతి చేకూరాలని నీరుకుల్లా సెంటర్లో నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ ఓట్లతో అందలమెక్కిన అగ్రవర్ణ నేతలు బీసీలపై దాడులు జరుగుతున్న కూడా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అదే అగ్రవర్ణ కులస్తుల పసికందుకు ఇలా జరుగుతే ముఖ్యమంత్రి వెంటనే స్పందించేవారు అని సర్పంచ్ అన్నారు. అదే బీసీ బిడ్డ కాబట్టి అంతకులు అగ్రవర్ణ రెడ్లు కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం లేదని పార్టీలకు అతీతంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో బీసీ బిడ్డ ఉంటే వెంటనే స్పందించే వారని సర్పంచి నీరజా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్‌లో వైభవంగా 'జాతీయ విజ్ఞాన దినోత్సవం'

మేకార్తి దినపత్రిక

ఝరాసంగం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ కేనావతి ఆదేశానుసారం, కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.?ఆకట్టుకున్న సైన్స్ నమూనాలు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి వివిధ రకాల వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్యాలను,



వారు రూపొందించిన పరికరాలను చూసి స్థానిక ఇతర పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విద్యార్థులు తాము తయారు చేసిన నమూనాల పనితీరును మరియు వాటి వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను అతిథులకు వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ విభాగం ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విజ్ఞాన శాస్త్రంపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, భవిష్యత్తులో వారు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని వక్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో అక్షర భారతి మోడల్ స్కూల్ యొక్క విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భయం భయంగా ఉంది: పీవీ సింధు



మేకార్తి దినపత్రిక మార్చ్ 01

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు దుబాయ్ చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. తాజాగా అక్కడి పరిస్థితులపై పోస్టు పెట్టారు. తాము ఉన్న ప్రాంతానికి అతి సమీపంలోనే పేలుడు సంభవించిందని..

ప్రాణభయంతో అక్కడి నుంచి పరుగులు తీశామని పేర్కొన్నారు. ఇక్కడ పరిస్థితులు గంట గంటకూ భయానకంగా మారుతున్నాయన్నారు. మేము చిక్కుకున్న ప్రదేశానికి దగ్గరగా పేలుడు సంభవించింది.

అది మా అందరికీ భయానక క్షణమని రాసుకొచ్చారు.

# ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ ప్రారంభోత్సవం చేసిన.

**- డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్..**

**- షోరూం యజమాని మణికంటి రఘువర్ధన్ రెడ్డి..**

మేకార్తి దినపత్రిక

నల్లబెల్లి మండల కేంద్రంలో శనివారం రోజున ఏడిఎమ్ఎస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ ప్రారంభోత్సవానికి కోర్ కమిటీ సభ్యులు రచ్చ శ్రీనివాస్ రావు, దర్గనాల బాబురావు లతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన షోరూమ్ యజమాని మణికంటి రఘువర్ధన్ రెడ్డి లు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను ఆహ్వానించగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎలక్ట్రికల్ బైకులే ప్రతి ఒక్కరూ వాడుతారని అన్నారు. అధిక వాహనాలు పెట్రోల్, డిజిల్ ఇంధన వాడకంతో వాతావరణం కాలుష్యం అవుతుందని దాని వల్ల మనుషులు అనారోగ్యాల బారిన పడి మృత్యువాత పడుతున్నారని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా



ఎలక్ట్రికల్ వాహనాల వైపు దృష్టి సారిస్తున్నారని తెలిపారు. వాతావరణ కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ ఎలక్ట్రికల్ బైక్ లను వాడి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మేరుగు బాబుయాదవ్, బీసీ సంక్షేమ సంఘం నల్లబెల్లి నాయకులు గోనెల నరహరి, ఈర్ల రమేష్, పాండవుల రాంబాబు,పిట్టల రామస్వామి,బొడిగె సమ్మయ్య, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్,ముత్యాల గోవర్ధన్, జంగిలి రవియాదవ్,శ్యామల దేవేందర్,కొలగాని రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలో దోమల నివారణ ప్రత్యేక డ్రైవ్..

**– మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక

కామారెడ్డి పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, పెరుగుతున్న దోమల ఉధృతిని అరికట్టేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో రేపటి నుండి పట్టణవ్యాప్తంగా “దోమల నివారణ ప్రత్యేక డ్రైవ్” చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల పట్టణంలోని పలు వార్డుల్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని ఫిర్యాదులు అందుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని



అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య అంశాలు: -ప్రత్యేక సమీక్ష: ఈ కార్యక్రమ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరిగింది. పట్టణంలోని మొత్తం 49 వార్డుల్లో విడతల వారీగా రసాయనాల పిచికారి చేపట్టాలని ప్రణాళిక సిద్ధం చేశాం. వార్డు మెంబర్ల భాగస్వామ్యం: ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు అందరూ క్రియాశీలకంగా పాల్గొనాలి. ప్రతి కౌన్సిలర్ తమ వార్డులోని గల్లీ గల్లీ తిరుగుతూ, ఎక్కడైతే నీరు నిల్వ ఉందో అక్కడ వెంటనే క్లీనింగ్ చేయించి, యాంటీ-లార్వా ఆపరేషన్లను పర్యవేక్షించాలని కోరారు.

ఫాగింగ్ స్ప్రేయింగ్: దోమల గుడ్లను నిర్మూలించడానికి డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేయడం, గడ్డి మందు కొట్టడం సాయంత్రం వేళల్లో ఫాగింగ్ మిషన్ల ద్వారా పొగ వేయడం వంటి పనులను ముమ్మరం చేస్తాం. -ప్రజలకు విజ్ఞప్తి: మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం ‘డ్రై-డే’ పాటించాలని చైర్‌పర్సన్ విజ్ఞప్తి చేశారు. ”ప్రజారోగ్యం విషయంలో మా ప్రభుత్వం మున్సిపల్ యంత్రాంగం రాజీ పడదు. వార్డు మెంబర్లందరి సహకారంతో కామారెడ్డిని దోమల రహిత పట్టణంగా మార్చడమే మా లక్ష్యం” అని ఉమారాణి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మజీద్, మహేష్, బబులు, అన్వార్, వేణు, జావీద్ సానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్, జావన్లు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య పర్యటన..

మేకార్తి దినపత్రిక

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం, బుర్నాపూర్ గాంధారి మండలం గండిపేట్ గ్రామాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పిట్లం మండలం బుర్నాపూర్ మార్కెట్ యార్డ్ కు చేరుకున్న సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ ను అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సంబంధిత అధికారులు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం బుర్నాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యల పై ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభ్యర్థనలు సంక్షేమ కార్యక్రమాల అమలు పై వివరాలు తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా చైర్మన్ కి వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా బుర్నాపూర్ గ్రామపెద్దలతో మార్చి 9వ తేదీన ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. -గాంధారి మండలం గండిపేట్ గ్రామం గండిపేట్ గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా సర్పంచ్ , ఉపసర్పంచ్ సమన్వయంతో కలసికట్టుగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. గ్రామాభివృద్ధి



కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే పరస్పర సహకారం , సమన్వయం పాటించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, రహదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్, ఉప సర్పంచ్ లు ఐక్యంగా పని చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టి గండిపేట్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు డి.ఎస్.సి.డి.ఓ. డి.టి.డి.ఓ.డి.పి.ఆర్.ఓ. డి.ఎం.ఓ. తహసీల్దార్ లు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కేటీ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం,: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మేదరబస్తీలో ఎస్ ఆర్ కె టి పాఠశాలలో రెండురోజుల పాటు అత్యంత వైభవంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో సి. వి. రామన్ ప్రభావం అనే ముఖ్యమైన శాస్త్రీయ ఆవిష్కరణను ప్రపంచానికి పరిచయం చేశారు కనుక ఈ రోజున వేడుకలు జరుపుకుంటున్నాము..ఎస్ ఆర్ కె టి పాఠశాలలో మొదటిరోజు విద్యార్థులకు గ్రూపుల వారీగా విద్యార్థులను విభజించి క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలు ఎస్ ఆర్ కె టి పాఠశాల డైరెక్టర్స్ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఆధ్వర్యంలో జరిగాయి. రెండో రోజు అంటే ఫిబ్రవరి 28న పాఠశాల డైరెక్టర్ రామరాజు, హథీరాం జానకిరామ్ పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణ వైస్ ప్రిన్సిపల్ సాల్మన్ పాఠశాల సిబ్బంది సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలతో అంజలి ఘటించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు తెచ్చిన వర్కింగ్ మోడల్స్ ను ప్రదర్శించడం జరిగినది. విద్యార్థులు తెచ్చిన వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వీక్షించి అభినందించడం జరిగినది. ఈ వర్కింగ్ మోడల్స్ లో బయాలజీ విభాగంలో మట్టితో పని లేకుండా కేవలం నీటితో పౌష్టిక ఆహారంతో ప్లాంట్స్ పెరుగుట అలాగే భౌతిక శాస్త్ర విభాగంలో చంద్రయాన్-3. రసాయన శాస్త్ర విభాగంలో మురికి నీటిని ఎలా శుద్ధి చేయాలి అనే ప్రక్రియను విద్యార్థులు చక్కగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని తిలకించిన పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించడం జరిగినది.



# మానవుని మనుగడ సైన్స్ సిలారపు దామోదర రాజసినరసింహ

మేకార్తి దినపత్రిక

నిప్పు రూపమెత్తి సైన్స్ నిరూపమాన మెత్తి, శక్తి నిచ్చే చక్రమై వెలసె సైన్స్.! జగతి గతిని మలుపు తిప్పేచీకట్లను చిదిమి వేసి చిరుదీపం, అయ్యే సైన్స్.! దూరాలను దరి చేర్చిన దగ్గర బంధువు సైన్స్.!తడి ఆరని హేతువాదం తరతరాలుగా వస్తున్న మన పెద్దల సాంప్రదాయం.! తరతరాల నుండే ఎదురీదుతున్న శ్రమదోపిడి నుండి శ్రామికుల శ్రమైక సౌందర్యం.! శాస్త్రీయ సాంకేతిక నిండిన నీడన అప్పుడప్పుడు సన్నగిల్లిపోతున్నది.! కొందరి కాలినడకలు అంతరిక్షం వైపునకే చూస్తున్నవి అడుగులు.! ఈ సృష్టికి-ప్రతిసృష్టి ప్రగతిగా ప్రతిఫలిస్తున్న మేళవింపులో సంఘసజీవనం నుండి శాస్త్ర విజ్ఞానం.! విరివిగా విస్తరిస్తున్నప్పుడు నిరంతర శోధనల్లో, బోధనల్లో మరింత మనుగడని సాధిస్తూనే చేరుకోవాలి మానవత్వాన్ని ప్రతీ క్షణం.! ప్రకృతిలో మానవుడు జీవన కారుణ్యాన్ని పెంపొందించుకునే సంకల్పం.! కోటి విద్యలు కూటి కొరకే, సంస్కృతుల నుండి పుట్టిన శాస్త్రవిజ్ఞానం సామరస్యం కొరకే, ప్రకృతి నుండి ప్రభవించిన శాస్త్రవిజ్ఞాన ప్రశస్తి సద్వినియోగం కొరకే.! ప్రతి ఒక్కరికి జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు.సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్య ఒ శాస్త్ర సాంకేతిక ఒ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు.




# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

మేకార్తి దినపత్రిక


కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పేదలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను అందిస్తుందని దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి లు అన్నారు. మండలంలోని చింతమాను పల్లి గ్రామంలో నీల లక్ష్మీ -నవీన్ కు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షాన ఉంటుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆదేశానుసారం తాము ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రబోయిన స్వామి. ముత్యంపేట సర్పంచ్ అక్షర శ్రీనివాస్. డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సీతారాశీ మధు. శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి,శేఖర్, లావణ్య, బాలమణి, షమ్మీ బాల్ నర్సు సాల్రా రాజు.తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడైన నీల లక్ష్మీ నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బట్టలు పెట్టి గౌరవించారు.



# రెండో రోజుకు చేరుకున్న నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు

**– శిక్షణకు తప్పనిసరిగా హాజరుకావాలని అధికారుల సూచన**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో అచ్చంపేట డివిజన్ పరిధిలోని నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. గ్రామాల్లో పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులను ఎలా వినియోగించుకోవాలి, గ్రామ పంచాయతీ సొంత వనరులు పెంచడం అంశాలపై బల్మూర్ ఏం.పి.ఓ నర్సిరెడ్డి అవగాహన కల్పించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల అందరికీ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా డిపిఓ నూతన సర్పంచులకు పాలన అంశాలపై అవగాహన కల్పించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ ఓరియంటేషన్ శిక్షణకు నూతన సర్పంచులు అందరూ తప్పనిసరిగా హాజరు అయి అన్ని అంశాలు తెలుసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ పరిధిలోని నూతన సర్పంచులు అందరూ పాల్గొన్నారు.

# చంద్ర గ్రహణం సందర్భంగా ఉమామహేశ్వర దేవాలయం మూత

**- 4 వ తేదీ నుండి యథావిధిగా ఆలయంలో దర్శనం**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీశైలం ముఖద్వారంగా వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం మార్చి 3 వ తేదీన చంద్ర గ్రహణం కారణంగా ఆలయం మూసి ఉంటుంది అని శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ భీరం మాధవరెడ్డి తెలిపారు. భక్తులు ఎవరు నిరాశ పడకూడదని తిరిగి 4వ తేదీన స్వామి వారి దర్శనం మరియు నిత్య అన్నదానం కార్యక్రమం యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ మాధవ రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 18న ప్రారంభం కానున్న నల్లమల్ల అమర్నాథ్ (సలేశ్వరం) యాత్ర

**అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చెంచు యువత పిలుపునిచ్చారు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల్ల అమర్నాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర మార్చి 18 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చించు యువకులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. లింగమయ్య స్వామి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఏ విధంగా స్వామివారి జాతర ఏర్పాట్లలో స్థానిక చెంచు యువత చురుగ్గా పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. సలేశ్వరం జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోవాలని చెంచు యువత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చారకొండ బాలకృష్ణ మరియు లింగమయ్య స్వామి జాతర నిర్వాహక కమిటీ సభ్యులు, చెంచు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డు కౌన్సిలర్ కు సన్మానం..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డిలోని 35వ వార్డులో శనివారం (దేవునిపల్లి) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ బోజన్నగారి వినోద కి ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వినోద మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, దాత రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

